జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 20 ఏప్రిల్ 2026 పేజీలు : 14




2 లో..

## నిమ్మ నగర్ లో పోచమ్మ పండుగ వేడుకలు

# మహిళల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

**నల్గొండ డిసిసి అధ్యక్షులు - పున్నా కైలాష్ నేత మహిళాలు ఎవ్వరూ మోడీని నమ్మరు!**

మహిళా సాధికారత ఆర్థిక రాజకీయ సమానత్వానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత అన్నారు. ఆదివారం నాడు యాదవ సంఘం భవన్లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అని ఆమె నాయకత్వంలో భారతదేశం ప్రగతి పథంలో వచ్చిందన్నారు.



5 లో..



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

క్రమం తప్పకుండా యోగా చేస్తే రుగ్మతలు దూరం.. ఆసనాలతో తగ్గుతున్న బీపీ, షుగర్,పెరుగుతున్న రోగనిరోధక శక్తి.. ఆధ్యాత్మిక శ్రేయస్సును మెరుగు పరుస్తున్న యోగ సాధన..

2 లో..



2

## అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

కోదాడ, అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గుడిబండ రోడ్డులో గల డీమార్ట్ నందు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ఎలా ఆర్పాలో తగు జాగ్రత్తలు గురించి అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు డీ మార్ట్ సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది.

# కొండమల్లేపల్లిలో హరీష్ రావుకు బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి):**

మాజీ మంత్రి హరీష్ రావుకు కొండమల్లేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. గుర్రంపోడులో జరిగే కార్యకర్తల సమావేశానికి వెళ్తూ పట్టణంలో పాలసీతలికరణ కేంద్రంలో పూల బొకేతో ఆహ్వానించారు. కార్యకర్తలు జై తెలంగాణ, కాబోయే సీఎం అంటూ నినాదాలు చేశారు. అనంతరం నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు...మిగతా 2లో



## 50 కిలోల బియ్యం పంపిణీ

**ఆలేరు ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామానికి చెందిన సాదుల చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం గ్రామ సర్పంచ్ కందుల స్వామి పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిరబోయిన నర్సింలు, అబ్బ సాయిలు ,ఆనందం, శ్రీకాంత్, రామ్ నరసయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.



# నిమ్మ నగర్ లో పోచమ్మ పండుగ వేడుకలు



**ఆలేరు ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అబిత నగర్ గ్రామపంచాయతీలోని నిమ్మ నగర్ లో పోచమ్మ పండుగ వేడుకలను గ్రామ సర్పంచ్ నాయిని అమరావతి రామచంద్రారెడ్డి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లు బూడిద బిక్షమయ్యగౌడ్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైల శేఖర్ రెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామచంద్రారెడ్డి మాజీ ఎంపీపీ ఇందిర సత్యనారాయణ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు యాదయ్య పాల్గొని పూజల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మనబోలు గ్రామ సర్పంచ్ మామిడాల నర్సమ్మ మల్లయ్య, ఉప సర్పంచ్లు కృష్ణారెడ్డి కోలక్రిష్ణ, వార్డు మెంబర్లు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కృష్ణంరాజు, నర్సిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షపతి ,సమాజం రెడ్డి, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి ,సిద్ధారెడ్డి ,సాయిరెడ్డి ,మహేందర్ రెడ్డి ,నరసింహారెడ్డి ,లవన్ రెడ్డి ,వేణు రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,సాయికుమార్ ,జంగారెడ్డి ,కృష్ణ ,ఎలేందర్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో హరీష్ రావుకు బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కేతావత్ విలియ నాయక్



నినావత్ కిషన్ నాయక్ టివిఎన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దశ్రు నాయక్, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు రమా తులసి రామ్ నాయక్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు లింగారెడ్డి, పలువురు ముఖ్య నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

## క్రమం తప్పకుండా యోగా చేస్తే రుగ్మతలు దూరం..

## ఆసనాలతో తగ్గుతున్న బీపీ, షుగర్,పెరుగుతున్న రోగనిరోధక శక్తి..

## ఆధ్యాత్మిక శ్రేయస్సును మెరుగు పరుస్తున్న యోగ సాధన..

**నల్గొండ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

మానవాళి జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళన, శారీరక రుగ్మతలు సాధారణమైపోయాయి. ఈ నేపథ్యంలో, శరీరం మనస్సును ఏకీకృతం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించే అద్భుతమైన మార్గం యోగా. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు, ఇది ఒక జీవన విధానం, ఇది శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును





మెరుగుపరుస్తుందని యోగ గురువులు పేర్కొంటున్నారు. యోగ శరీరంలోని అన్ని భాగాల పనితీరును మెరుగుపరుస్తుందని వెన్నుముక బలానికి ఊపిరితిత్తుల సామర్థ్యానికి మంచిదని మనస్సును నిశ్చలం చేయడానికి ఏకాగ్రత పెంచడానికి తోడ్పడతాయని చెబుతున్నారు.రోజుకు కనీసం 30-45 నిమిషాల పాటు యోగా సాధన చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, ఒత్తిడి లేని జీవితాన్ని పొందవచ్చు. యోగాతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవడం కూడా అంతే ముఖ్యంమని పేర్కొంటున్నారు.ఏదైనా కొత్త యోగాసనాలను ప్రారంభించే ముందు నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమమని యోగా గురించి మరింత సమాచారం కావాలన్నా మీకు ఏవైనా నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు ఉంటే తమను సంప్రదిస్తే దానికి తగిన ఆసనాలు సూచిస్తామని యోగ గురువు తెలిపారు.దానికి తగిన ఆసనాలు సూచిస్తామని యోగ గురువు తెలిపారు.

### యోగ సాధునతో థైరాయిడ్ సమస్య తీరింది.. దాసోజు సురేఖ.

ప్రతిరోజూ యోగా సాధన చేయడంతో నాకు థై రాయిడ్ సమస్య తీరింది. అధిక బరువు తగ్గిందని నల్లగొండ పట్టణానికి చెందిన



దాసోజు సురేఖ తెలిపారు. సూర్య నమస్కారాలు చేయడం ద్వారా బీపీ, షుగర్ నార్మల్గా ఉం టోందని అదేవిధంగా ధ్యానం చేస్తుండడంతో ఒత్తిడి తగ్గి ప్రశాంతమైన నిద్ర వస్తోందన్నా రు . మనకు ఎంత పని ఉన్నా ప్రతిరోజు యోగాసనాలు తప్పకుండా చేయాలని దీంతో రుగ్మతలు వచ్చినా తట్టుకుని నిలబడే శక్తి వస్తుందన్నారు

### శారీరక శ్రమ లేని వారికి యోగ సాధన ఎంతో ఉపయోగకరం.. యోగ గురూజీ ఊట్కూరి నాగేశ్వరరావు...

క్రమం తప్పకుండా ప్రతిరోజూ అరగంట నుంచి గంటసేపు యోగాసనాలు వేయడం ద్వారా మాన సిక ప్రశాంతత చేకూరుతుందని అదేవిధంగా శారీరక శ్రమ లేని వారికి ఈ యోగాసనాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని నల్లగొండ పట్టణానికి చెందిన యోగ గురూజీ ఊట్కూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. యోగా చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి అనారోగ్య సమస్య లను అధిగమించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు 15 సంవత్సరాలుగా ఉచితంగా యోగా సనాలు నేర్పిస్తున్నానని యోగా చేయడం ద్వారా శారీరకంగా, ఉల్లాసం గా, ఉత్సాహంగా ఉండవచ్చుని నిగ్రహంగా, ఓపికగా ఉండి బరువు తగ్గవచ్చుని ఆన్లైన్ ద్వారా కూడా రష్యా, ఇండోనేషియాలో ఉంటున్న తెలుగు వాళ్లు యోగా నేర్చుకుంటున్నారని తెలిపారు.

# అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు**

**కోదాడ టౌన్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**

కోదాడ, అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గుడిబండ రోడ్డులో గల డీమార్ట్ నందు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ఎలా ఆర్పాలో తగు జాగ్రత్తలు గురించి అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు డీ మార్ట్ సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు మీరు ఉద్యోగాలు చేస్తున్న ప్రాంతాల్లోనే జరిగినప్పుడు కాకుండా మీరు నివాసం ఉంటున్న గ్రామాలలో జరిగినప్పుడు మీరు ఆ ప్రమాదాన్ని నివారించడానికి కూడా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిమార్ట్ మేనేజ్మెంట్, ఫైర్ సిబ్బంది ఎం శ్రీనివాస్, లీడింగ్ ఫైర్ ఫైటర్ డి ప్రకాష్, ఫైర్ ఫైటర్ జి శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 92 మంది భారతీయ యాత్రికులకు వీసా నిరాకరించిన పాకిస్థాన్

పాకిస్థాన్‌లోని పవిత్ర క్షేత్రాలను సందర్శించాలనుకున్న 92 మంది భారతీయులకు అక్కడి ప్రభుత్వం వీసాలు నిరాకరించింది. ఖల్సా సజ్నా దివస్ వేడుకల్లో భాగంగా గురుద్వారా పంజా సాహిబ్‌ను దర్శించుకునేందుకు వీరు సిద్ధమవగా, ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనపై ఖల్సా వాక్స్ న్యూస్ పోర్టల్ ఒక కథనాన్ని ప్రచురించింది.ఈ 92 మంది భక్తుల పేర్ల చివర "సింగ్" లేదా "కౌర్" లేనప్పటికీ, వీరంతా పది మంది సిక్కు గురువులపై ప్రగాఢ విశ్వాసం ఉన్నవారని ఖల్సా వాక్స్ కథనంలో సుదీప్ సింగ్ పేర్కొన్నారు. మొదట ఏప్రిల్ 10 నుంచి 19 వరకు వీరికి వీసాలు మంజూరు చేసిన పాకిస్థాన్, ఆ తర్వాత వాటిని రద్దు చేయడం భారతీయ కుటుంబాల మత విశ్వాసాలను దెబ్బతీసిందని ఆయన విమర్శించారు.హిందూ సమాజాన్ని గురుద్వారాల నుంచి దూరం చేసేందుకు పాకిస్థాన్ పన్నిన వ్యూహాత్మక చర్యగా ఇది కనిపిస్తోందని సుదీప్ సింగ్ ఆరోపించారు. హిందూ, సిక్కు కుటుంబాల మధ్య బంధాన్ని ఎవరూ విడదీయలేరని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు సిక్కుల పట్ల సానుభూతి నటిస్తూనే, మరోవైపు ఐఎస్ఐ ద్వారా భారత్‌లోకి డ్రగ్స్, ఆయుధాలు పంపిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమ వసూలు చేస్తే రైతులతో కలిసి ఉద్యమిస్తాం

**– సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్**

**దామరచర్ల, ఏప్రిల్ 18,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి అక్రమంగా వసూళ్లకు పాల్పడితే రైతులతో కలిసి ఉద్యమిస్తామని సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలోని ఐకెపి, సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించి రైతులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి బస్తాకు అధికారికంగా 18 రూపాయలు వసూలు చేయాల్సి ఉన్నప్పటికీ, కొన్నిచోట్ల ప్రతి బస్తా కు 10 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని, అలా ఇచ్చేందుకు



ఒప్పుకుంటేనే త్వరితగతిన ధాన్యం తూకం వేస్తామని, లోడింగ్ చేస్తామంటూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కూలీలు,మేస్త్రీలు కొందరు బెదిరిస్తున్నారని రైతులు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతు ఇబ్బంది పడకూడదని, దళారీ వ్యవస్థ ఉండకూడదని ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తుంటే, మధ్యలో కొనుగోలు కేంద్రాల్లో కూడా కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయటం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే రైతులను ఏకం చేసి సిపిఐ తరుపున ఉద్యమిస్తామని అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృశ్య సకాలంలో కాంటాలు వేసి, మిల్లులకు ధాన్యాన్ని తరలించేందుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలో సకాలంలో డబ్బులు జమ చేయాలని కోరారు. రైతులకు కొనుగోలు కేంద్రాలలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ధనావత్ శాంత, ధీరవత్ లింగా నాయక్, జమ్మల కోటయ్య, భాగం శేషయ్య, రాంబాబు, లక్ష్మయ్య, పవన్ కళ్యాణ్ రమేష్ నాయక్,సైదా నాయక్, నాయక్ తదితరులున్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు శాలువాతో సత్కరించిన బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు తుల్సిరామ్ నాయక్

**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి):**

మాజీ మంత్రి హరీష్ రావుకు కొండమల్లేపల్లి మండల బీఆర్ఎస్వి అధ్యక్షులు చెన్నారం సర్పంచ్ రామావత్ తుల్సిరామ్ నాయక్ ఘన స్వాగతం పలికారు. గుర్రంపోడులో జరిగే కార్యకర్తల సమావేశానికి వెళ్తూ పట్టణంలో పూల బొకేతో ఆహ్వానించారు. కార్యకర్తలు జై తెలంగాణ, కాబోయే సీఎం అంటూ నినాదాలు చేశారు. అనంతరం మండల నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ నియోజవర్గ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీకి మహిళ బిల్లుపై చిత్తశుద్ధి లేదు

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి**

**ఆలేరు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

భారతీయ జనతా పార్టీకి మహిళా బిల్లు పట్ల చిత్తశుద్ధి లేదని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మహిళా వ్యతిరేక పార్టీ గా చిత్రీకరిస్తూ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుందని బిజెపి చేస్తున్న అసత్య దురుద్దేశ పూరిత ప్రచారాన్ని తిప్పికొట్టారు. భారతదేశ ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో చెప్పబడుతున్న ఒక పచ్చి అబద్ధం అన్నారు. వాస్తవానికి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు 2023లోనే ఏకగ్రీవంగా ఆమోదించింది అన్నారు. ఇప్పుడు లోక్సభలో విఫలమైందని ఏమిటంటే మహిళా రిజర్వేషన్ల ముసుగులో దేశవ్యాప్తంగా పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభల స్థానాల సంఖ్యను పెంచడానికి నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడానికి చేసిన ప్రయత్నమే అటువంటి రాజ్యాంగ 131వ సవరణ బిల్లు అని మహిళా రిజర్వేషన్ కొత్తగా తీసుకురావాల్సిన అవసరం లేదన్నారు. బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన మూడు బిల్లులు మహిళా అంశం లేదు. ఇన్విటేషన్ పేరుతో మళ్లీ అధికారంలోకి రావడం భారతీయ జనతా పార్టీ ప్రయత్నం చేస్తుందని మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టకుండా



తప్పుదోవ పట్టిస్తుందని బిజెపి పార్టీ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని యూపీఏ హాయంలో చేపట్టున్నటువంటి మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడానికి మేము బిల్లు పెడుతున్నాము. ఏ పార్టీ వారు సహకరించడం లేదని మీరు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పార్లమెంటు మరియు శాసనసభలలో ఉన్న స్థానాల సంఖ్య ఆధారంగానే మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ గట్టిగా డిమాండ్ చేస్తుంది అన్నారు. బిజెపి తర చీకటి రాజకీయ ఎజెండాను అమలు చేస్తుందని స్పష్టమవుతుందని రాజకీయ అవసరాల కోసం రాజకీయ ఎత్తుగడల కోసం మహిళలని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయాలనుకుంటే భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీకి మనుగడ కరువు అవుతుందని చెప్పారు

# యాదవుల పండుగకు ఎమ్మెల్యే వీరేశం కుఆహ్వానం

నార్కట్ పల్లి, ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి ): మండలంలోని లింగామంతుల స్వామి (గంగా దేవి )పండుగకు రాగలరని నకరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అసెంబ్లీ టైగర్ శ్రీ వేముల వీరేశం ను ఆహ్వానించారు. నార్కట్పల్లి పట్టణం పెద్ద గొల్ల జనగా కనకయ్య యాదవ్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మన శ్రీ లింగమంతుల స్వామి పండుగ రోజున మన యాదవ్ కుటుంబ సభ్యులు అందరం కలిసి మెలిసి ప్రశాంతంగా పండుగను విజయవంతం చేయాలి అని అన్నారు. ఒకవేళ వ్యక్తిగత గొడవలు ఏమైనా ఉంటే పండుగ రోజు కావాలని గొడవలు చూస్తే లక్ష రూపాయలు జరినామా విధించ పడుతుందనిఆయన అన్నారు. యాదవ సంఘం అందరూ దృష్టి లో పెట్టుకుని పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని యాదవ్ కుటుంబ



సభ్యులకు పేరుపేరునా తెలియ చేయనైనది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో నార్కట్ పల్లి పెద్ద గొల్ల జెనిగ కనకయ్య యాదవ్, సారె గొల్ల దుబ్బాక నరేష్ యాదవ్,కమిటీ సభ్యులు జెనిగ బిక్షం యాదవ్,రేముడా ల. సత్తయ్య యాదవ్,నార్కట్ పల్లి 13వార్డ్ సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్ యాదవ్, కాసం మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 33 శాతం మహిళ రిజర్వేషన్ అమలు చేయాలి -నకిరేకంటి మొగులయ్య

**నార్కట్ పల్లి, ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి):**

నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం మహిళా రిజర్వేషన్ల 33% అంశంపై నల్లగొండ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం బి ఎల్ ఎ టు బూతు లెవెల్ ఏజెంట్ బిజెపి మండల కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ నకిరేకంటి మొగిలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న హాజరు కావడం జరిగింది. వీరిరువురూ కార్యకర్తలని ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 25 న తారీకున కట్టంగూరు మండలంలో జరగబోయే బి ఎల్ ఎ టు నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా ఓటు వేయడం మహిళలని కించపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ ఒక విధానాలు కనబడుతున్నాయి అని ఆయన అన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేయాలని సంకల్పంతో బిజెపి ప్రభుత్వం ముందుకు వెళుతుంటే దీనికి పూర్తి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మహిళా లోకాన్ని అగౌరవపరిచే విధంగా వారు బిల్లుని వ్యతిరేకించడం మహిళలని చట్టసభల్లో తీసుకురావడం అనేది కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదు అనడానికి ఇది నిదర్శనం ఇలాంటి చర్యలని ముక్తకంఠంతోటి యావత్ మహిళా లోకం ఖండించాల్సిన అవసరం ఉన్నది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొరివి శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్,



సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్ రావు, వార్డు మెంబర్ వడ్డేగొని రామలింగం నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ కొప్పు శ్రీకాంత్, బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు యాట చంద్ర శేఖర్, బీజేవైఎం మండల నాయకులు పాలకూరి రమేష్, పానుగుల్ల శివ, మండల నాయకులు చెరుకుపల్లి ప్రశాంత్, సంతోష్, ఇట్టబోయిన నాగేష్, నర్సిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల ముంగిటకు కార్పొరేట్ వైద్యం

### ఆపదలో అండగా స్వర్ణ భారతి ట్రస్ట్ దాతృత్వం

### పేదలకు స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయం

### జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు





**కోదాడ టౌన్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**




నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ శ్రీకర ఆసుపత్రి నిపుణులు ఆర్థోపెడిక్ సేవలు అందించగా, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు ఇరువురు కలిసి 485 మంది రోగులను పరిక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం గొప్ప విషయమని అందుకుగాను ఎంతో సేవ చేస్తున్న ట్రస్ట్ సభ్యులను కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యులు భరత్ రెడ్డి, కృష్ణ చైతన్యాలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమరి సత్తిబాబు, ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్,ఓరుగంటి కిట్టు,సంయుక్త కార్యదర్శి యాదా సుధాకర్,ట్రస్ట్ స్వయం సేవక్ సభ్యులు చీదేళ్ళహనువ ంతరావు,దేవరశెట్టి శంకర్రావు, కాళంగివెంకటేశ్వ ర్లు నాగుబండి పురుషోత్తం, పొత్తుమూర్తు విద్యాసాగర్, ట్రస్ట్ సందానకర్త వెంపటి వెంకట రమణ,వంగవీటి రంగారావు,ట్రస్ట్ యువత విభాగం నాయకులు గుడుగుంట్ల సాయి,పైడిమర్రి సతీష్,మహిళా విభాగ నాయకులు వంకాయల స్వాతి, వంగవీటి సత్య,నాగరాని. అన్నం పుష్ప, కోత్తూరి విజయ,కందిబండ విజయ, నాగుబండి రమాదేవి తదితరులు పాల్గొనారు.

# ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం డిమాండ్

**కోదాడ టౌన్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**

కోదాడ ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, అంబేద్కర్ అవార్డు గ్రహీత, ప్రజాకవి, వాగ్గేయకారుడు కొండలన్న మాట్లాడుతూ ఉద్యమ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు, బంద్‌లు వంటి కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారని గుర్తుచేశారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజల్లో ఆవేశం పెరిగి, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు, ఆర్టీసీ బస్సుల ధ్వంసం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన తెలిపారు. ఉద్యమంలో ఉద్యోగ సంఘాలు, విద్యార్థులు, మహిళలు, రైతులు, కూలీలు, కళాకారులు, మేధావులు వంటి అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావడంలో జేఏసీల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో వార్తలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయడంలో ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియాతో పాటు ప్రజల చేతుల్లో ఉన్న సోషల్ మీడియా కూడా ప్రముఖ పాత్ర పోషించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ఉద్యమ పార్టీగా ఎదిగిన టీఆర్ఎస్ (బీఆర్ఎస్) అధికారంలోకి వచ్చినప్పటికీ, నిజమైన ఉద్యమకారులను పక్కనబెట్టి వారి త్యాగాలను విస్మరించిందని కొండలన్న విమర్శించారు. ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు సరైన సహాయం అందలేదని, కేసులు ఎదుర్కొన్న, శారీరకంగా నష్టపోయిన ఉద్యమకారుల సమస్యలు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని, వారిపై కేసులు, అరెస్టులు, వేధింపులు కొనసాగించిందని ఆయన ఆరోపించారు.



# అక్రమ షెడ్డు నిర్మాణాలు... అధికారుల నిర్లక్ష్యం?

**కోదాడ టౌన్, ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో వ్యాపార రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. కొంతమంది వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకునే క్రమంలో ప్రభుత్వ భూములను, రహదారి పక్క ప్రదేశాలను ఆక్రమిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో పెద్దఎత్తున షెడ్ల నిర్మాణం జరుగుతున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నా, వాటిని అడ్డుకునే చర్యలు కనిపించకపోవడం స్థానికుల్లో అసంతృప్తి రేకెత్తిస్తోంది. ఇదిలా ఉంటే, రహదారుల వెంట తోపుడు బండ్లపై జీవనం సాగించే చిన్న వ్యాపారులపై మాత్రం అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అయితే పెద్ద స్థాయి వ్యాపారులు, ప్రభావశీలుల విషయంలో మాత్రం మౌనం పాటించడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “చిన్నవారిపై కఠినత్వం... పెద్దవారిపై మౌనం” అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు కొనసాగితే రహదారుల వెడల్పు తగ్గి ట్రాఫిక్ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రమాదాలకు దారితీయకుండా తక్షణమే ఈ నిర్మాణాలను అడ్డుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కానీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు షెడ్యూలకు పర్మిషన్ అవసరం లేదు అనడం గమనార్హం.







# వాయిలసింగవరం గ్రామంలో చలివేంద్రము ప్రారంభం

### చలివేంద్రము ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు

**అనంతగిరి ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):**

అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో గ్రామపంచాయితీ కార్యాలయం దగ్గర గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు చుండూరు అచ్చయ్య గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో చలివేంద్రమును గ్రామ సర్పంచ్



నందిగామ శ్రీనివాసులు ప్రారంభించినారుఈ సంధర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల సౌకర్యార్థం త్రాగునీరు కొరకు ప్రజల దాహార్తిని తీర్చటం కొరకు ముందుకు వచ్చిన కీర్తిశేషులు చుండూరు అచ్చయ్య కుటుంబసభ్యులను అభినందించారు. గ్రామ అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో కీర్తిశేషులు చుండూరు అచ్చయ్య కుటుంబసభ్యులు, చుండూరు భారతమ్మ,చుండూరు మురళి, మాజీ పాక్స్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు గద్దె రఘు, కొల్లు సుబ్బారావు,దాములూరి మురళి,గద్దె రావ ారావు, జొన్నలగడ్డ సైదులు, మేళ్ళచెర్వుజకరయ్య, గూడపూరి కోటయ్య, బుర్రా నాగమల్లేశ్వరరావు, బుర్రా రాజబాబు, అల్లు నాగేశ్వరరావు, గద్దె మురళి, బుర్రా సైదులు, వంశీ,చుండూరి నరేష్ మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్పందించాలి.. మాకు న్యాయం చేయాలి"

### భూమి కోసం కన్నీటి పోరు.. అంధ దంపతుల ఆవేదన

**చౌటుప్పల్,ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి )**

కొయ్యలగూడెం గ్రామానికి చెందిన అంధ దంపతులు కుంట్ల రాజిరెడ్డి, జ్యోతి రెడ్డి తమ సొంత చెల్లెలు ఆకిటి మంజుల, ఆమె భర్త సత్తిరెడ్డి మోసం చేశారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు."మాకు కళ్లు లేవు.. అయినా కుటుంబ సభ్యులే అండగా ఉంటారని నమ్మాం. మా పాపను చూసుకుంటామని, మాకు తోడుగా ఉంటామని నమ్మబలికి భూమి పత్రాలపై సంతకాలు చేయించుకున్నారు. ఆ సంతకాలతో మా భూమిని ఇతరులకు విక్రయించారు" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆదివారం ఆకిటి మంజుల– సత్తిరెడ్డి ఇంటి ముందు బైఠాయించి అంధ దంపతులు ఆందోళన చేపట్టారు. తమ జీవనాధారమైన భూమిని కోల్పోయామని, ఇప్పుడు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నామని వారు కన్నీటిపర్యంతమయ ్యారు. "మాకు న్యాయం చేయాలి, మా భూమిని తిరిగి ఇప్పించాలి" అంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



ఈ కార్యక్రమం లో కుంట్ల వెంకట్ రెడ్డి, మాధవరెడ్డి, సుష్మా రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుర్కంటి భూపాల్ రెడ్డి, గుర్రం ప్రసాద్ రెడ్డి, కుంట్ల శివారెడ్డి, కంకల శ్రీకాంత్, అందుల క్రాంతి, సైదా వలి, వెంకన్న, నల్లగొండ బ్లైండ్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో వడ్ల కొనుగోళ్లలో బహిరంగ దోపిడీ..

### రైతు నెత్తురోడుతుంటే అధికారుల మౌనం!

### నకిరేకల్ నియోజకవర్గం:

### ఒక్కో గ్రామంలో ఒక్కో రకమైన తూకం..

### అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై , రైతుల కడుపు కొడుతున్నా వైనం..

**నకిరేకల్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**

అన్నదాత కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం అటుంచితే, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సాగుతున్న 'తూకం దందా' రైతులను నిలువునా ముంచుతోంది. నకిరేకల్ నియోజకవర్గంలో వడ్ల కొనుగోళ్లు అస్తవ్యస్తంగా మారాయి. ఒక్కో గ్రామంలో ఒక్కో రకమైన తూకం పెడుతూ, మిల్లర్లు, స్థానిక అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై రైతుల కడుపు కొడుతున్నారు.

బస్తాకు 2 నుండి 5 కిలోల కోత.. రైతుల నెత్తిన భారం

ప్రభుత్వ నిబంధనల ప్రకారం బస్తాకు నిర్ణీత బరువు ఉండాలి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. కొన్ని గ్రామాల్లో 43 కేజీల తూకం వేసి 40.700ల కేజీలుగానే రికార్డు చేస్తున్నారు. మరికొన్ని చోట్ల 37 కేజీలు తూకం వేసి 35 కేజీలుగా చూపిస్తున్నారు. అంటే, ప్రతి బస్తాలో 2 నుండి 5 కిలోల వరకు రైతుల కష్టాన్ని మిల్లర్లు నిస్సిగ్గుగా దోచుకుంటున్నారు.

లక్షల్లో రైతుల సంపద ఆవిరి!

ఈ తూకం మోసం వల్ల రైతులు భారీగా నష్టపోతున్నారు:

సన్నకారు రైతులు: తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే సన్నకారు రైతులు కూడా కనీసం 15 వేల రూపాయల వరకు ఆర్థికంగా నష్టపోతున్నారు.

ఎద్ద రైతులు: 300 నుండి 400 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించే పెద్ద రైతులకు అయితే, ఈ తూకాల్లో కోతల వల్ల 50 వేల రూపాయలకు పైగా నష్టం వాటిల్లుతోంది.

?చెమటోడ్చి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి, దళారుల దౌర్జన్యంతో అన్నదాతల జేబులకు చిల్లులు పడుతున్నాయి.


పార్టీ కార్యకర్తలదే పెత్తనం.. రైతులకు తప్పని అగచాట్లు

గతంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో పారదర్శకంగా జరిగిన కొనుగోళ్లు, ఇప్పుడు అధికార పార్టీ కార్యకర్తల చేతుల్లోకి వెళ్లాయి. మ్యాచర్ (తేమ పరీక్ష) విషయంలోనూ వివక్ష స్పష్టంగా కనిపిస్తోంది. అధికార పార్టీ కార్యకర్తలు తమకు నచ్చిన వారి వడ్లను తేమ ఉన్నా లేకున్నా పాస్ చేయిస్తున్నారు. సీనియారిటీని, నిబంధనలను గాలికి వదిలేసి, తమ వర్గం వారి పంటను ముందుగా కొనుగోలు చేస్తూ, సామాన్య రైతులను నిరీక్షణలో పడేస్తున్నారు.

అధికారుల చేతకానితనం.. ముంచుకొస్తున్న ఘర్షణలు

ఈ దందాపై బాధితులు కలెక్టర్ నుండి ఎమ్మార్వో వరకు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. "మేము చర్యలు తీసుకుంటే స్థానిక ఎమ్మెల్యే నుండి ఇబ్బందులు ఎదురవుతాయి" అంటూ కిందిస్థాయి అధికారులు చేతులెత్తేస్తున్నారు. అధికార పార్టీకి, ఎమ్మెల్యేకు భయపడి అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో, గ్రామాల్లో రైతుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. తమకు అన్యాయం జరుగుతుంటే అడగాల్సిన వ్యవస్థే మౌనం వహించడంతో, రైతుల మధ్య గొడవలు జరిగి ప్రాణనష్టం జరిగే ప్రమాదకర పరిస్థితి కనిపిస్తోంది. ?డిమాండ్లు:

?వెంటనే నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకాలను తనిఖీ చేయాలి.




నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మిల్లర్లు, నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

కొనుగోలు కేంద్రాల బాధ్యతలను మళ్ళీ పూర్తిస్థాయిలో అధికారుల పర్యవేక్షణలోకి తీసుకురావాలి.

పార్టీ కార్యకర్తల జోక్యాన్ని అరికట్టి, పారదర్శకంగా వడ్ల కొనుగోళ్లు జరిగేలా చూడాలి.

అధికార పార్టీ కనుసన్నల్లో సాగుతున్న ఈ అక్రమాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, రైతుల ఆగ్రహ జ్వాలలు పెరిగి శాంతిభద్రతల సమస్యగా మారే అవకాశం ఉందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. అన్నదాతలను రక్షించాల్సిన ప్రభుత్వమే, వారిని మిల్లర్ల దోపిడీకి బలి చేయడం దారుణమని రైతులు వాపోతున్నారు.

# మహిళల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

### నల్గొండ డిసిసి అధ్యక్షులు - పున్నా కైలాష్ నేత

### మహిళాలు ఎవ్వరూ మోడీని నమ్మరు!

**నల్గొండ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

మహిళా సాధికారత ఆర్థిక రాజకీయ సమానత్వానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత అన్నారు. ఆదివారం నాడు యాదవ సంఘం భవన్లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అని ఆమె నాయకత్వంలో భారతదేశం ప్రగతి పథంలో వచ్చిందన్నారు. శ్రీమతి సోనియా గాంధీ యూపీఏ చైర్ పర్సన్ గా దేశంలో ఉండబడే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభివృద్ధికై అనేక సంస్కరణలు చేపట్టిన ధీశాలి అని కొనియాడారు. 40 సంవత్సరాల నుంచి ఉన్న బిజెపిలో ఒక్కరైనా అధ్యక్షులు మహిళలను చేశారా ? జాతీయ పార్లమెంటు కమిటీలో మహిళలు ఉన్నారా నేడు 21 రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిలో ఎంతమంది మహిళలు ఉన్నారని ప్రశ్నించారు .దేశ రాష్ట్రపతిగా ప్రతిభా పాటేల్ ను రాష్ట్రపతి చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు నేడు పార్లమెంటులో కుట్రపూరితంగా మోడీ ప్రవేశపెట్టిన బిల్లు విగిపోవడానికి బిజెపి ఫాసిస్టు విధానాలు కారణమన్నారు! డీలిమిటేషన్ లో మహిళల బిల్లులను తీసుకురావడం పెద్ద కుట్రగా అభివర్ణించారు. 2023లో ఆమోదించిన మహిళా బిల్లును ఇప్పుడు ఉన్న పార్లమెంటు శాసనసభ సభ్యుల ఆధారంగా యధాతధంగా ఆమోదించాలని డిమాండ్ చేశారు. బిజెపి తన సామ్రాజ్యవాద కాంక్షతో చీకటి ఎజెండాను అమలు పరచడం ద్వారా దక్షిణా భారతదేశ మరియు చిన్న రాష్ట్రాలను దెబ్బతీయడానికి ఎన్నుకున్న రాజకీయ ఎత్తుగడ అని అలాంటి బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని 2023లో ఆమోదించిన బిల్లును యధాతధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మనువాదం ఆధారంగా ఏర్పడ్డ బిజెపి ఏనాటికి మహిళలను గౌరవించదని నేడు మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని మొసలి కన్నీరు కారుస్తున్న మోడీని దేశ మహిళలు నమ్మరని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్ ,రవీందర్ రెడ్డి, తోటకూరి పరుశురాములు, ముంతాజ్ అలీ ,చర్లపల్లి గౌతం పగిళ్ల రాజు ,రవితేజ, సాగర్ రెడ్డి, వేముల గోపీనాథ్ , అశోక్, ఇంధనూరి శీను, పరశురాం, చకిలం ఫణి కుమార్ ,శ్రీను నాగార్జున గౌడ్, శరత్, పరశురాం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హాలియా,ఏప్రిల్19(ప్రజా జ్యోతి)**

అనుముల మండలం,హాలియా పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి 1986-87 సంవత్సరపు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 40 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరూ తమ తమ స్నేహితులను కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనాటి అల్లరిని గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకుని బాల్యపు స్మృతులను నెమరు వేసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. అలనాటి మధురస్మృతులను తలచుకొని భావోద్వేగానికి గురయ్యారు. సరదగా ఆటలు ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించి,అక్షర జ్ఞానంతో తమ భవితకు పునాదులు వేసిన గురువులను గొప్పగా సన్మానించి,గురువులపై తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఎంతో విధేయతతో గొప్ప మనసు కలిగి ఉన్నత శిఖరాలను చేరిన తమ తమ విద్యార్థులను చూసి గురువుల కళ్ళు ఆనంద భాష్పాలు వర్షించాయి. తమ కళ్ళముందే చిన్న మొక్కలు వంటి విద్యార్థులు పెరిగి పెద్దయి వృక్షాలుగా ఇలా ముందట కనిపిస్తుంటే మనసు నిండిపోయిందని,ఇంతకన్నా మాకేం కావాలని,మా జీవితం ధన్యమైందని,గురువులంతా ముక్తకంఠంతో,ఆనందం వ్యక్తపరిచారు. తమ గురువులను సత్కరించుకున్న విద్యార్థులు రోజంతా ఎంతో సంతోషంగా గడిపారు. తాము చదువుకున్న పాఠశాలకు రూ. 25000 రూపాయలతో మొబైల్ మైక్ సెట్ ను




బహూకరించారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు నరసింహారావు, యాదగిరి రెడ్డి,సత్యనారాయణ రాజు ,ప్రభాకర్ రావు,మోహన్ రెడ్డి,1986-87 సంవత్సరపు పూర్వ విద్యార్థులు తాళ్ల శ్రీధర్, కొమ్మనబోయిన చంద్రశేఖర్, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,రవి, నాగార్జున,హమీద్,వద్ర వెంకటరెడ్డి,మలి ్లకార్జున్,షేక్ జలీల్,నల్లబోతు వెంకటయ్య, నాగమల్లేశం, సత్యనారాయణ,కరుణ ాకర్,వెంకటయ్య,న రసింహారెడ్డి, గురువయ్య,శ్రీనివాస రెడ్డి, మాధవి,ఇందిర,అరుణ,పద్మ, వరమ్మ,వరలక్ష్మి,శ్రీదేవి, ఆశ్రమున్నిస బేగం,నిర్మల, వెంకటనారాయణమ్మ, నాగరాణి,రామలింగం,వినయ్, శివ నారాయణ,మోహన్ రెడ్డి, నర్సిరెడ్డి,మహేందర్, వెంకట్రామరాజు,కృష్ణయ్య, శ్రీనివాసరెడ్డి,దుర్గయ్య,వెంకయ్య, శ్రీను,చెన్నారెడ్డి,వెంకటరామిరెడ్డి, నోవా,వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# చలివేంద్రానికి 100 కేజీల పెరుగు అందించిన ఎస్వీఆర్ పాఠశాల యాజమాన్యం



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి ఆదివారం ఎస్వీఆర్ పాఠశాల (శ్రీ వెంకటేశ్వర కళాశాల) నిర్వాహకులు 100 కేజీల పెరుగు అందించారు. ఈ పెరుగుతో చలివేంద్రంలో సుమారు 2000 మందికి పైగా పాదచారులు, ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఎస్వీఆర్ పాఠశాల నిర్వాహకులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, సునీత రెడ్డి, విప్లవ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేష్, కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందం పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలకు భారీగా తరలిరండి

**మర్రిగూడ టీడీపీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్**



మర్రిగూడ, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి ): తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు 76వ జన్మదిన వేడుకలు తేదీ .20.4.2026 ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ లోని టీ.టీ.డీ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా ఎన్టీఆర్ భవనంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడుతుందని మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్ అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని మాజీ కోఆర్డినేటర్లు రాష్ట్ర నాయకులు, ఏడు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హైదరాబాదులోని ఎన్టీఆర్ భవనంకు తరలివచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మర్రిగూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లేష్, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, బీసీ సెల్ అధ్యక్షులు కాసర్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గునుగంటి శ్రీనివాసులు, దేవరకొండ సత్తయ్య,లెంకలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, లెంకలపల్లి గ్రామ వార్డు సభ్యులు బరిగల గణేష్,ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల మల్లేశం పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఎన్టీఆర్ భవనంకు తరలివచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు కోరారు.

# పార్లమెంట్ లో మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్పాలి

**పాలక వీడు, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి ):**

పార్లమెంటులో మహిళా బిల్లుని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు ఇండి కూటమి మహిళా బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందకుండా 2/3 వ వంతు మెజారిటీ రాకుండా అడ్డుకోవడంలో కీలకపాత్ర వహించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చర్య మహిళా లోకం కి చేసిన ద్రోహం. ఈ ద్రోహానికి నిరసనగా భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో మహిళ లోకం కాంగ్రెస్ పార్టీకి దాని మిత్ర పక్షాలైన ఇండి కూటమికి తగిన బుద్ధి చెప్తారని, భారతీయ జనతా పార్టీ పాలకీడు మండల అధ్యక్షులు రమావత్ నరి నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ



ప్రధాన కార్యదర్శి సురోజు ఉపేందర్ చారి, మండల సీనియర్ నాయకులు కుందూరు మట్టారెడ్డి, మండల నాయకులు మేకల శ్రీను, మండల ఉపాధ్యక్షులు బెజ్జం సైదులు, దళిత మోర్చా మండల మాజీ అధ్యక్షులు లంజపల్లి నాగరాజు, రాయి గోపాల్, లావుడియా రమేష్ తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు.

# బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన అన్నాతమ్ముళ్ల

**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 19,(ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన ఇరిగి బొందయ్య గారు ఇటీవల మరణించగా, ఆయన కుటుంబానికి స్థానిక నాయకులు దూదిపాల శ్రీనివాస్ రెడ్డి గారు,టీపీసీసీ సభ్యులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి గారు కలిసి బొందయ్య గారి కుటుంబానికి రూ. 30,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు బొందయ్య గారి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బొందయ్య గారి కుమారుడు ఇరిగి నాగేష్‌కు ఈ సహాయం అందిస్తూ కుటుంబానికి భరోసా కల్పించారు. బొందయ్య గారు తన చివరి శ్వాస వరకు ట్రాక్టర్ డ్రైవర్‌గా కష్టపడి కుటుంబాన్ని పోషించిన విషయం గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను డా. వేణుధర్ రెడ్డి గారు స్మరించారు. ఇకపై కూడా ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి బాలకృష్ణ, వార్డు మెంబర్ కలగోని రమేష్, శవ్వ మదార్, ఎదుళ్ళ ఎల్లయ్య, ఎదుళ్ళ కృష్ణయ్య, ఎదుళ్ళ యేసయ్య, ఎదుళ్ళ గోవింద్, పంది నాగేష్, ఎదుళ్ళ బుచ్చయ్య తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్ కి ఐదు రోజుల శిక్షణ ముగింపు





**పాలకవీడు, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి ):**

పాలకీడు మండలంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్,వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమంలో చేయుతగా ఉండి వారు చేయవలసిన బాధ్యత గురించి తెలియపరచడానికి ఎంపీడీఓ లక్ష్మీ అధ్యక్షతన పాలకీడు మండలం గుడుగుట్లపాలెం గ్రామం రైతు వేదిక నందు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్స్ రాజా, రవి అందరికి అర్థమై విధంగాశిక్షణ ఇవ్వ టం జరిగింది. ఆదివారం రోజు శిక్షణ పొందిన ఉపసర్పంచ్,వార్డు సభ్యులను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్టర్ ఆఫ్ పంచాయతీ రాజ్ ధ్రువీకరణతో అందరికి శిక్షణ సర్టిఫికెట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, జాన్ పహాడ్ దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్ ( తెలంగాణ ఉపసర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు), సజ్జాపురం ఉపసర్పంచ్ కిషన్ నాయక్, పలు గ్రామపంచాయతీల ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది.

# పాతకోట వద్ద ప్రమాదకర డ్రైనేజ్ పరిష్కరించాలి

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

పట్టణంలోని పాతకోట వద్ద ఉన్న ప్రమాదకర డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో డ్రైనేజ్ పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోచంపల్లి--బీబీనగర్ ప్రధాన రహదారి పక్కన తవ్వి వదిలిన కాలువ కారణంగా ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇప్పటికే అనేక ఘటనలు జరిగినప్పటికీ అధికారులు స్పందించలేదని విమర్శించారు. మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వెంటనే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



# సాగర్ లో సూర్య ప్రతాపం

**భానుడి భగభగలకు విలవిలలాడుతున్న పట్టణం**

**బయటకు రావాలంటేనే వణుకుతున్న జనం**

**రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు**

**నిర్మానుష్యంగా మారిన వీధులు**

**నాగార్జునసాగర్ మార్చి 19 ప్రజా జ్యోతి**



నాగార్జునసాగర్ పట్టణంలో ఎండలు మండిపోతున్నాయి.గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగడంతో సాగర్ ప్రాంతం నిప్పుల కొలిమిని తలపిస్తోంది.ఉదయం 8 గంటల నుండే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటం తో జనం బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు.మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు వీస్తుండటంతో పట్టణంలోని ప్రధాన రహదారులు,పైలాన్ కాలనీ,హిల్ కాలనీ ప్రాంతాలు జనం లేక వెలవెలబోతున్నాయి. అత్యవసర పనుల నిమిత్తం బయటకు వచ్చే వారు,ఎండ వేడి నుంచి ఉపశమనం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాగర్ ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకుల సంఖ్య ఎండ ప్రభావంతో గణనీయంగా తగ్గింది.అటు దినసరి కూలీలు,చిరు వ్యాపారులు ఎండ తీవ్రతకు పనులు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కొబ్బరి నీళ్లు,పుచ్చకాయల దుకాణాల వద్ద జనం రద్దీ కనిపిస్తోంది. ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.ముఖ్యంగా వృద్ధులు,చిన్న పిల్లలు మధ్యాహ్నం పూట బయటకు రావొద్దని,డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి తగినన్ని నీళ్లు,మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని సూచించారు,రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

# దేశాన్ని మనువాదం వైపు మళ్ళిస్తున్న బిజెపి ప్రభుత్వం

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ విమర్శ**



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 19, ( ప్రజాజ్యోతి ) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని మనువాదం వైపు మళ్ళిస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ విమర్శించారు. ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని అమరవీరుల భవనంలో జరిగిన " రాజ్యాంగం మనువాద సవాళ్లు" అనే సెమినార్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా జాంగిర్ మాట్లాడుతూ స్వాతంత్రం రాక ముందుకు ఉన్న పరిస్థితులను బట్టి కులాలను మతాలను పరిశీలించాకే అంబేద్కర్ రాజ్యాంగంలో చదువు అట్టడుగు వర్గాల పరిస్థితులను పరిశీలించి చట్టాలను తయారు చేశారన్నారు. ప్రతి పేదవాడు ముందు తన ప్రాథమిక హక్కుల విద్యను అభ్యసించాలని, అందరికీ సమాన హక్కులు కల్పించాలని కులం మతం విభేదాల వంటి వాటి నుంచి బయటికి రావాలనే ఉద్దేశంతోనే రాజ్యాంగం లో అన్ని హక్కులను కల్పించడం అన్నారు. బిజెపి ప్రభుత్వం ఉన్నత వర్గాలకు కొమ్ముకాస్తూ దేశాన్ని మనువాదం వైపు నడిపించాలని చూస్తున్నదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోవడంలేదని అన్నారు. రైతులు నిరుద్యోగులు పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెట్రోల్ గ్యాస్ డీజిల్ పై రేట్లు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలపై పన్నులు వేస్తున్నది అన్నారు. ప్రభుత్వ విధానాలపై ప్రజలంతా మేధావులు ఆలోచించి ఉద్యమాల వైపు నడవాలని కోరారు. సిపిఎం మండల కార్యవర్గ సభ్యుడు చింతకాయల నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి. శ్రీనివాసాచారి, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు చిలువేరు అంజయ్య, కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బంధువుల బాలకృష్ణ, డీఎస్పీ జిల్లా నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకుడు వలిగొండ యాదయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు బిక్షం, రైతు సంఘం మండల కార్యదర్శి కొమ్ము మల్లేశం, సిపిఎం నాయకులు గంగాదేవి బిక్షపతి, రొమ్ముల గాలయ్య, గుంటూరు సుదర్శన్ చారి, బొడ్డుపల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహితుడికి అండగా నిలిచిన మిత్రులు

**మునగాల ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):-**

ం జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్‌లో 1999 నుండి 2003 వరకు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న బాల్య మిత్రులు తమ స్నేహితుడికి అండగా నిలిచారు. నర్సింహులగూడెం గ్రామానికి చెందిన ఎస్కే రఫీ భార్య ఎస్కే సైదాబీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ విషయం తెలుసుకున్న అతని బాల్య స్నేహితులు రఫీ కుటుంబాన్ని పరామర్శించి, వారికి ఆర్థిక సహాయంగా రూ.50,000 నగదు అందించారు.తెలిపారు. చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన తమ మిత్రులను కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని చెప్పారు. గతంలో కూడా తమలో ఎవరికి కష్టం వచ్చినా అండగా నిలిచామని, భవిష్యత్తులో కూడా అదే విధంగా సహాయం కొనసాగిస్తామని వెల్లడించారు.అలాగే ఎస్కే రఫీ కుటుంబానికి ధైర్యం చెప్పి, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# రూఫింగ్ ఇండస్ట్రీని ప్రారంభించిన ఎమ్మెల్సీలు

**హాలియా,ఏప్రిల్19(ప్రజా జ్యోతి)**



హాలియా పట్టణంలోని ఈశ్వర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ రూఫింగ్ ఇండస్ట్రీని ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, ఎం సి కోటిరెడ్డి లు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఇలాంటి ఇండస్ట్రీలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి నందికొండ రామేశ్వరి,మాజీ ఎంపీపీ ఆంగోత్ భగవాన్ నాయక్, కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్,నకరేకంటి అన్నపూర్ణ సైదులు,ఎడవల్లి మేరీ రంజిత్,పిల్లి చంద్రకళ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శిగా మెదరమెట్ల వెంకటేశ్వర్రావు ఏకగ్రీవ ఎన్నిక

**మునగాల, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):-**



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శిగా మునగాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివారం జిల్లా పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల్లో, మహాసభకు హాజరైన రైతు సంఘం ప్రతినిధులు తనను సూర్యాపేట జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు, మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గా, కొక్కిరేణి పిఎసిఎస్ చైర్మన్ గా సుదీర్ఘకాలం పనిచేస్తూ మండలంలోని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజాఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ రైతు సంఘం బలోపేతం కోసం పనిచేస్తున్న తనను జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్న రైతు సంఘం ప్రతినిధులకు ఆయన ఈ సందర్భంగా విప్లవ ధన్యవాదాలు తెలిపారు, రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నిర్వహించే రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూక్షేత్రస్థాయిలో రైతుల్ని సమీకరించి రైతు పండించిన పంటకుగిట్టుబాటు ధర కోసం, కనీసం మద్దతు ధర కోసం, పెండింగ్లో ఉన్న బస్తాకు 500 రూపాయలబోనస్ నిధుల విడుదల కోసం, రైతు బంధు, రైతు బీమా తదితర అంశాలపై ఉద్యమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు,

# చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ లను ఘనంగా సన్మానించిన స్నేహితులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 19,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలంలోని చింతపల్లిలో ఆదివారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ దంపతులను చిన్ననాటి స్నేహితులు ఘనంగా సన్మానించారు. తమతోపాటు చదువుకొని,ఆడి పాడిన చిలుకూరి సుధా బాలకృష్ణ దంపతులు రాజకీయాల్లో ఎదిగి నేడు మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎదిగిన మిత్రుడిని సన్మానించుకోవడం గొప్పగా ఉందన్నారు. ఎంత



ఎదిగిన తమ అనుబంధాన్ని కొనసాగిస్తూ వస్తుండటం బాలకృష్ణ మంచితనానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ దంపతులు మాట్లాడుతూ తమ ప్రతి ఎదుగుదలలో కుటుంబ సభ్యులలో ఒకరిగా అండగా నిలబడుతున్న స్నేహితులు ఉండటం తమ అదృష్టం అన్నారు. చైర్ పర్సన్ గా తమ బాధ్యతలను మరింత సమర్ధవంతంగా నెరవేర్చేందుకు అందరూ ఇదే సహాయ సహకారాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, షరీఫ్ బాయ్, బలరాం, రమేష్,ఏజాష్, బక్కయ్య, మండేలా శ్రీను, పుప్పాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి యువత ఉన్నత ఉద్యోగాలను సాధించాలి

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన చిలువేరు అనిల్ కు సన్మానం

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 19, ( ప్రజాజ్యోతి ) : కుమ్మరి యువతి యువకులు ఉన్నత చదువు చదవాలని ప్రభుత్వ ఉద్యోగాలలో రాణించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు చిలువేరు సైదులు కోరారు. ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కుమ్మరి సంఘం భవనంలో కేంద్ర ప్రభుత్వ టాక్స్ డిపార్ట్మెంట్లో ఎగ్జిక్యూటివ్ ఉద్యోగం సాధించిన చిలువేరు అనిల్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత చదువుల కోసం కష్టపడాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ప్రైవేటు రంగాలలోనూ ఉన్నత ఉద్యోగాలను కష్టపడి సాధించుకోవాలని కోరారు. సమాజంలో ముందుకెళ్లాలంటే చదువు ఉద్యోగాలు ముఖ్యమని సూచించారు. కార్యక్రమంలో కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు అంజయ్య, జిల్లా కార్యదర్శి చిలువేరు శంకర్, కుమ్మరి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు నరసింహ, సంఘం నాయకులు చిలువేరు అంజయ్య, చిలువేరు సంజీవ, తెలంగాణ బిక్షం, చిలువేరు శ్రవణ్ కుమార్, చిలువేరు మురళి, జంగయ్య, అంజయ్య, యాదయ్య, సత్తయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# హిందూ సమాజం ఐక్యతను సాధించాలి

## హిందూ సమ్మేళనంలో వక్తల పిలుపు

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 19, ( ప్రజాజ్యోతి) : హిందూ సమాజం ఐక్యతను




సాధించాలని హిందూ విభాగ ప్రచారకు కాసం సత్యనారాయణ కోరారు. ఆదివారం రాత్రి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉప మండల హిందూ సమ్మేళనం సమావేశం జరిగింది. కట్ల భాస్కరాచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాసం సత్యనారాయణ మాట్లాడుతూ సమాజం పట్ల గౌరవభావం అంకిత భావం సేవా గుణం అలవాటు చేసుకోవాలన్నారు హిందూ కుటుంబ సభ్యులు అంతా ఐక్యత భావంతో పనిచేయాలని కోరారు. సమాజ



సేవకు దేశాలకు తోడ్పడాలని సూచించారు. అన్నపూర్ణేశ్వరి ఆశ్రమ నిర్వాకుడు శంకరానంద స్వామి, మహిళా ప్రవచన కర్త కౌముది తంగిరాల తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వందలాదిమంది పాల్గొన్నారు.



# నేటి తరానికి స్ఫూర్తి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి

## రిటైర్డ్ జడ్జి కుకుడాల లక్ష్మణ్

**చిట్యాల ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి నేటి తరానికి స్ఫూర్తి అని విశ్రాంత న్యాయమూర్తి కుకుడాల లక్ష్మణ్ అన్నారు. ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్ హోదా పొందిన సందర్భంగా చిట్యాల పట్టణంలో కుకుడాల గోవర్ధన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమంలో నరసింహ రెడ్డి నీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత న్యాయమూర్తి కుకుడాల లక్ష్మణ్ మాట్లాడుతూ స్వయం కృషి పట్టుదలతో కష్టాలకు ఎదురీది ఉన్నత స్థానానికి ఎదిగి ఐఏఎస్ హోదా సాధించారని చిన్నప్పటినుండే క్రమశిక్షణతో చదివి ఈ స్థాయికి ఎదగడం చిట్యాలకు గర్వ కారణమన్నారు. డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ తనకు తెలుగు భాష అంటే మక్కువ ఎక్కువ అని తెలుగుభాష తోటే చదివి ప్రస్తుతం ఉన్నత స్థానానికి చేరుకో గలిగినానని చిట్యాల తనను తీర్చి దిద్దిందని చిట్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణానికి చెందిన పెద్ది నరేందర్ కూతురు పెద్ది సరయు భరతనాట్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాలేశ్వరం శంకరం,రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు ఈకృష్ణ కౌండిన్య, మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ అందరికీ గీతా రమేష్,వైస్ చైర్మన్న గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్,కోనేటి ఎల్లయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, షబానా అజీమ్,నిమ్మనగోటి శ్రీనివాస్, ప్రమోధ సాహితీ ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం,సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్, ఏభూషి నరసింహ,డా సాగర్ల సత్తయ్య, సిలివేరు నరసింహ, డాక్టర్ ఉప్పుల పద్మ,మిత్రులు శివకోటి యాదగిరి,శీలా సత్యనారాయణ, ఏనుగు నర్సిరెడ్డి,చెరుపల్లి రఘునాథం,నాంపల్లి శ్యామ్, ఇమ్మడి శ్రీనివాస్,పోకల స్వామి, సిలివేరు కృష్ణ,పి సుదర్శన్ రెడ్డి, రావుల నర్సిరెడ్డి,ఎండి గాలిబ్, సర్దార్ బహదూర్ సింగ్, శివకోటి రమేష్, శీలా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.






## పసలేని ఆరోపణలు మానుకో

**విమర్శలు మాని పనులు చేయి...**

**వ్యక్తిగత అవసరాల కోసం వీలీనం**

**గామ పంచాయితీలకు ప్రభుత్వం చేసేది ఏమిలేదు**

**గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే**

**సిఎంకు కిషన్‌రెడ్డి కౌంటర్**

**హైదరాబాద**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మాట్లాడుతూ.. పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎ స్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని మండిపడ్డారు. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీ నం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు

**బెంగాల్ ప్రభుత్వం చొరబాటుదారులను కాపాడుతోందని ఆరోపణ**

**అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా సవరణను వ్యతిరేకిస్తోందని విమర్శ**

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు.**

**మమత పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి రాజ్యమేలుతున్నాయని వ్యాఖ్య**

**హైదరాబాద్,**

పశ్చిమ బెంగాల్‌లోని నాడియాలో జరిగిన ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభు త్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పొగమంచు కారణంగా ర్యాలీ ప్రాంతానికి చేరుకోలేకపోయిన ఆయన, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అధికార టీఎంసీ ప్రభుత్వం బెంగాల్‌లో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరే కిస్తోందని అన్నారు. మమతా బెనర్జీ పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ దుయ్యబట్టారు. ఇటువంటి మహా జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. తృణమూల్ నేతలు, ఆ పార్టీ బీజేపీని ఎంత వ్యతిరేకించినప్పటికీ బెంగాల్ అభివృద్ధిని మాత్రం తాము ఎప్పుడూ ఆపబోమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులను మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. మమతా బెనర్జీ పాలనలో ఉద్రిక్తతలు, అల్లర్లు, బెదిరింపులతో విసిగిపోయిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. బీహార్ ఎన్నికల ఫలితం బెంగాల్ ఎన్నికల్లో తమ విజయానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.